ఈరోజు
# తెలంగాణ
ప్రజల ఆయుధం..

విలేకరులు కావలెను

ఈరోజు తెలంగాణ పేపర్లో, పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 135 బుధవారం 04-6-2025

# వర్షాలు, వరదల పర్యవేక్షణకు ప్రత్యేక వ్యవస్థ

**హైదరాబాద్ :** మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇప్పటి కే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పా యింట్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పను ల్లో పురోగతిని గురించి ముఖ్యమంత్రి అడి గి తెలుసు కున్నారు. వర్షాకాల సన్నద్ధత పై అధికారులతో సమీక్షించిన ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ హార్వెస్టింగ్ వెల్స్‌లోకి చేరే వర్షపు నీరు చేరితే వెంటనే ఆటోమేటిక్ పంపులతో ఆ నీటిని బయటకు పంపిం చేలా చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. వాతావరణ శాఖ సూచనలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మానిటరింగ్ చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అధికారులతో ముఖ్యమంత్రి పేర్కొన్నారు.



నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి వర్షాలు పడినప్పుడు నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్‌ఎంసి విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశించారు.

నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సిఎం సూచించారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని, డీసిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలిం చాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్‌ఎండిఏ అధికారులతో పాటు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు చీవాట్లు

**కర్ణాటక :** కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందని నటుడు, ఎంఎన్ ఎంఅధినేత కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యల పట్ల కర్ణాటక హైకోర్టు మంగళవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజల మనోభావాలను దెబ్బ తీయడం సరికాదని స్పష్టం చేసింది. మీరు కమల్ హాసన్ కావచ్చు, మరొకరు కావచ్చు ప్రజల మనోభావాలను దెబ్బతీయ రాదని ధర్మాసనం పేర్కొంది. థగ్ లైఫ్ సినిమా విడుదలను నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. కమల్ తరుపు దాఖలైన పిటిషన్ లో క్షమాపణ ప్రస్తావనే లేదని ధర్మాసనం పేర్కొంది. కమల్ చేసిన వ్యాఖ్యలను హైకోర్టు తప్పుపట్టింది. ఈ దేశ విభజన భాషా ప్రాతిపదికన జరిగింది. ఒక ప్రజాప్రతినిధిగా ఇలాంటి ప్రకటన చేయకూడదు. కర్ణాటక ప్రజలు క్షమాపణ కోరుతున్నారని, మీరు క్షమాపణ చెప్పకుండా రక్షణకోసం కోర్టును

మిగిలా 2లో

## మళ్లీ అసైన్‌మెంట్ కమిటీలు


- ప్రజావసరాలకే ప్రభుత్వ మిగులు
- భూములు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కమిటీల ఏర్పాటు ఖమ్మం జిల్లా
- ములుగుమాడు రెవెన్యూ సదస్సులో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క
- పంద్రాగస్టు నాటికి భూసమస్యలు అన్నింటికీ విముక్తి : మంత్రి పొంగులేటి
- నాట్లకు ముందే రైతుభరోసా నిధుల జమ : మంత్రి తుమ్మల



**ఖమ్మం :** రాష్ట్రంలో మళ్ళీ అసైన్‌మెంట్ కమిటీలను పునరుద్ధరిస్తామ ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమా ర్క ప్రకటించారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా మంగళవారం ఖమ్మం జిల్లా, మధిర సెగ్మెంట్‌లోని ఎర్రపాలెం మండలం, ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వేతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమా న్ని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రా వు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సిసిఎల్‌ఏ నవీన్ మిట్టల్, సర్వే సెటిల్మెంట్ ల్యాం డ్ రికార్డ్స్ కమిషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్‌తో కలిసి ఆయన పారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మల్లు భట్టి మాట్లాడు తూ..ఎక్కడైనా ప్రభుత్వానికి సంబంధించిన మి గులు భూములు ఉంటే వాటిని తిరిగి వెనక్కి తీసుకొని ప్రజా వినియోగం కోసం ఉపయోగించుకునేలా అసైన్‌మెంట్ కమిటీలను మళ్లీ ప్రవేశపెట్టబోతున్నామని తెలిపారు.

భూ సంస్కరణల కారణంగా రాష్ట్రంలో దాదాపు 26 లక్షల ఎకరాల భూమిని పేదలకు అసైన్డ్ చేస్తూ పం పిణీ చేశారని, ధరణిలో ఈ భూములను పార్ట్ బిలో పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేశార ని, భవిష్యత్తులో అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా అసైన్‌మెంట్ కమిటీలను ఏర్పాటు చేసి మిగులు భూ ములతో భూ పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అర్హులకు భూ భారతి చట్టం ద్వారా పట్టాలు పంపిణీ

మిగిలా 2లో




## నరేందర్.. సరండర్ అన్న ట్రంప్ : రాహుల్ గాంధీ

ఆపరేషన్ సిందూర్, పాక్ - భారత్ మధ్య కాల్పుల విరమణపై ప్రతిపక్షనాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం నాడు వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. నరేంద్రమోదీ అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ కు లొంగిపోయారని కాంగ్రెస్ నాయకుడు ఆరోపించారు. గతనెల పాకిస్తాన్ తో సైనిక ఘర్షణ సమయంలో , అంటే ఆపరేషన్ సిందూర్, భారత్ –పాక్ మధ్య నాలుగు రోజులపాటు క్షిపణులు, వైమానిక దాడుల సమయంలో అమెరికా ప్రెసిడెంట్ నరేందర్.. సరండర్ అనగానే మోదీ లొంగిపోయి.. కాల్పుల విరమణ ప్రకటించారని రాహుల్ విమర్శించారు. భోపాల్ లో ఒక కార్యక్రమంలో రాహుల్ ప్రసంగిస్తూ, ట్రంప్ నుంచి నరేందర్ జీ వెంటనే లొంగిపోవాలని పిలుపు వచ్చిందని, మోదీ లొంగిపోయారని, అన్నారు. చరిత్ర దీనికి సాక్ష్యం అనీ, ఇది బీజేపీ, ఆర్ఎస్ఎస్ లక్షణం అని విమర్శలు గుప్పించారు. 1971లో పాక్ - భారత్ యుద్ధం సందర్భంగా అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు

మిగిలా 2లో

## గాజాలో 27 మందిని కాల్చి చంపేసిన ఇజ్రాయెల్ దళాలు





## దేశంలో 4026కు చేరుకున్న కరోనా కేసులు

**ఢిల్లీ :** దేశంలో కొవిడ్19 కేసులు చాప కింద నీరులా మెలిగా వ్యాపిస్తోంది. ఇప్ప టికే 4000 మార్కును దాటేసింది. అత్యధిక కేసులు కేరళలో నమోదు కాగా, దాని తర్వాత స్థానాల్లో మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ ఉన్నాయంటూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటాను విడుదల చేసింది. గత 24 గంటల్లో ఐదు తాజా కొవిడ్ మరణాలు సంభవించగా, క్రియా శీలక కేసుల సంఖ్య 4026కు చేరుకుందని సమా చారం. దేశంలో జనవరి నుంచి ఇప్పటి వరకు 37 కొవిడ్ మరణాలు సంభవించా యి. ఇక మే 22 నాటికి 257 కొవిడ్ రోగులు ఉండగా, మే 31 నాటికి 3395కి, ప్రస్తుతం 4026కు కేసులు పెరిగాయి. గత 24 గంటల్లో చనిపోయిన

మిగిలా 2లో

## బనకచర్లను ఒప్పుకోం

- అడ్డుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం
- మా అభ్యంతరాలను కేంద్రానికి తెలియజేశాం కేంద్ర మంత్రి
- సి.ఆర్ పాటిల్‌కు ఫిర్యాదు చేశాం బనక చర్లను అడ్డుకోవాలని కోరాం గోదావరి రివర్ మేనేజ్‌మెంట్
- బోర్డుకు, కేంద్ర మంత్రికి లేఖలు రాశాం మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్:** ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సముద్రంలో కలిసే నీళ్లే వాడుకుంటామని ఏపీ నేతలు ఎలా చెబుతారని ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ బనకచర్లను అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. సముద్రంలోకి వృథాగా పోయే జలాలనే వినియోగిస్తామని ఆంధ్రప్రదేశ్ నేతలు పేర్కొనడం విస్మయం కలిగిస్తోందన్నారు. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్‌కు లేఖలు రాశామని, ఈ అంశంపై కేంద్ర మంత్రితో నేరుగా మాట్లాడి ప్రాజెక్టును అడ్డుకోవాలని

మిగిలా 2లో

# మళ్లీ అసైన్‌మెంట్ కమిటీలు

చేస్తామన్నారు. దేశానికే తలమానికంగా అత్యంత పారదర్శకమైన భూ భారతి రెవె న్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని, పేద ప్రజలకు ఇది చుట్టంగా పనిచేస్తుందన్నారు.

దేశ చరిత్రలో చాలా అరుదుగా భూ భారతి వంటి అద్భుతమైన చట్టాలు వస్తాయని అన్నారు.

నక్షాలు లేకుండా రాష్ట్రంలోని 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని, ఈ 413 గ్రామాల ప్రజలకు భూ భారతి చట్టిం ద్వారా శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్వే చేయించి సరిహద్దులను నిర్ణయించి ఇబ్బందులు లేకుండా చేస్తామని అన్నారు. అందులో భాగంగానే పైలట్ ప్రాజెక్టు కింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేశామన్నారు.

**పంద్రాగస్టునాటికి భూ సమస్యలన్నింటికీ విముక్తి : పొంగులేటి**

దేశానికి ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిన విధంగానే వచ్చే ఆగస్టు నాటికి ధరణి నుంచి విముక్తి కల్పిస్తామని, భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపి రైతుల భూములకు భద్రత కల్పిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఆలోచనను ప్రజలపై రుద్దడం తమ ప్రభుత్వ విధానం కాదని, ప్రజల ఆలోచనలనే అమలు చేసే ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు వరకు పేదలకు పంచిందని, అటువంటి భూములను ధరణితో పేరుతో లక్షలాది ఎకరాలను తారుమూరు చేశారని, వీటిలో జరిగిన అక్రమాలను కూడా ప్రత్యేకంగా పరిశీలిస్తామని, అసైన్డ్ భూ హక్కుదారులకు కూడా పూర్తి హక్కులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

మనుషులకు ఆధార్‌లాగే భూములకు త్వరలో భూధార్ తీసుకువస్తామని చెప్పారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తా మని చెప్పారు. ప్రైవేట్ వ్యవస్థలో మొదటి విడత క్రింద రాష్ట్రంలో 6 వేల మంది సర్వేయర్లకు శిక్షణ అందించి వారికి లైసెన్స్ జారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒక రెవెన్యూ అధికారి ఉండే విధంగా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల 556 మంది రెవెన్యూ అధికారులను రాబోయే నాలుగు రోజులలో నియమిస్తున్నట్లు తెలిపారు.

**నాట్లకు ముందే రైతు భరోసా జమ : తుమ్మల**

ఈ వర్షాకాలంలో నాట్లకు ముందే రైతు భరోసా పథకం కింద రైతుల అకౌంట్లల్లో ప్రభుత్వ సాయాన్ని జమ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటించారు. సాధారణంగా భూముల జోలికి వెళ్లేందుకు పాలకులు భయపడతారని, కానీ సిఎం రేవంత్ మాత్రం ధైర్యంగా కొత్త రెవెన్యూ చట్టాన్ని సాహసోపేతంగా తీసుకువచ్చారన్నారు.

ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎంఎల్ఎ మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జెడి ప్రసన్న లక్ష్మి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఆర్‌డిఒ నర్సింహారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నరేందర్.. సరండర్ అన్న ట్రంప్ : రాహుల్ గాంధీ

లొంగకుండా శత్రుదేశాన్ని విచ్ఛిన్నం చేశారని, అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా ధీమాగా నిలిచారని రాహుల్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎప్పుడూ అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఎన్నడూ లొంగదు అని ఆయన పేర్కొన్నారు.కాగా, రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర స్వరంతో స్పందించింది. రాహుల్ గాంధీ పాకిస్తాన్ గూఢచారి సంస్థ ఐఎస్ ఐ ప్రతినిధిలా మాట్లాడుతున్నారని, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ అధికార ప్రతినిధి తుహీన్ సిన్హా విమర్శించారు.మే నెలలో భారత్ - పాక్ మధ్య అకస్మాత్ గా కాల్పులు నిలిపివేయడంలో తామే కీలక పాత్రవహించామని ట్రంప్ పదేపదే ప్రకటించారు. ట్రంప్ అలాంటి పాత్ర పోషించలేదని భారత దేశం గట్టిగా చెప్పినప్పటికీ, ట్రంప్ మాత్రం తమవల్లనే యుద్ధం అర్థాంతరంగా ఆగిందని అంటూ వచ్చారు. అమెరికా కోర్టులోనూఇదే వాదన వినిపించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ సంచలన కామెంట్స్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత్–పాకిస్తాన్ కాల్పుల విరమణకు సంబంధించి అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశం మేరకే మోడీ సరెండరయ్యారని రాహుల్ గాంధీ ఆరోపించారు.మంగళవారం భోపాల్‌లోని రవీంద్ర భవన్‌లో జరిగిన పార్టీ సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ.. స్వల్ప ఒత్తిడి కూడా వారిని భయభ్రాంతులకు గురిచేసి పారిపోయేలా చేస్తుందని బిజెపి–ఆర్ఎస్ఎస్‌ను ఎద్దేవా చేశారు. "బిజెపి–ఆర్ఎస్ఎస్ నాయకులపై కొంచెం ఒత్తిడి తెచ్చినా, వారు భయపడి పారిపోతారు. డొనాల్డ్ ట్రంప్ అక్కడి నుండి ఫోన్ చేసి.. నరేందర్.. లొంగిపోండి అని అన్నారు. ఇక్కడ, నరేంద్ర మోడీ 'ఎస్ సార్' అని యుద్ధం విరమించుకున్నారు" అని రాహుల్ అన్నారు. 1971 సంక్షోభ సమయంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీని గుర్తు చేస్తూ.. యుఎస్ సెవెంత్ ఫ్లీట్ ముందుకు సాగినప్పుడు.. ఆమె 'నేను చేయవలసినది నేను చేస్తాను' అని అన్నారని రాహుల్ పేర్కొన్నారు. "ఇది బిజెపి–ఆర్ఎస్ఎస్ వ్యక్తుల లక్షణం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి వారికి లొంగిపోయే లేఖలు రాసే అలవాటు ఉంది. కాంగ్రెస్ పార్టీ లొంగిపోదు. గాంధీజీ, నెహ్రూజీ, సర్దార్ పటేల్జీ – వీరు లొంగిపోయే వ్యక్తులు కాదు, అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తులు" అని రాహుల్ గాంధీ అన్నారు.

# కమల్ హాసన్‌కు కర్ణాటక హైకోర్టు చీవాట్లు

ఆశ్రయిస్తున్నారని కోర్టు చెప్పినట్లు లైవ్ లా నివేదిక పేర్కొంది. కమల్ హాసన్ ఏ ప్రాతిపదికన ఈ ప్రకటన చేశారని కోర్టు నిలదీసింది. మీరు చరిత్రకారుడా.. భాషా వేత్త నా.. ఏ ప్రాతిపదికన ఈ వ్యాఖ్యలు చేశారని ప్రశ్నించింది. మే నెల చివరి వారంలో చెన్నైలో థగ్ లైఫ్ చిత్రం ఆడియో విడుదల సందర్భంగా కమల్ హాసన్ కన్నడ భాష తమిళం నుంచి పుట్టింది అని చేసిన వ్యాఖ్య వివాదానికి దారితీసింది. ఈ వ్యాఖ్యపై కర్ణాటకలో నిరసనలు వెల్లువెత్తాయి. జూన్ 5న థగ్ లైఫ్ అనే సినిమా థియేటర్లలో రిలీజ్ కావలసి ఉంది. కాగా, నిజం చెప్పినందుకు క్షమాపణ చెప్పాలా అంటూ కమల్ హాసన్ నిరాకరించారు. కమల్ వ్యాఖ్యలకు నిరసనగా కర్ణాటకలో థగ్ లైఫ్ సినిమా విడుదలను అడ్డుకోవాలని కర్ణాటక ఫిల్మ్ పరిశ్రమ ప్రముఖులు నిర్ణయించడంతో అ సినిమా విడుదలకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ కమల్ హాసన్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.

**క్షమాపణ చెప్పాలన్న హైకోర్టు**

75 ఏళ్ల క్రితం రాజ్ గోపాల్ ఆచార్య అనే వ్యక్తి ఇలాంటి ప్రకటన చేసిన విషయాన్ని ప్రస్తావించిన కర్ణాటక హైకోర్టు ఆచార్య క్షమాపణ చెప్పినట్లే .. కమల్ హాసన్ కూడా క్షమాపణ చెప్పడం సముచితమని పేర్కొంది. మణిరత్నం సినిమా నిర్మించారని చెబుతున్న మీకు దాని ప్రాముఖ్యత తెలుసు. కానీ మీరు ప్రత్యక్షంగా ఎలాంటి క్షమాపణ చెప్పలేదని హైకోర్టు ధర్మాసనం పేర్కొంది. వాక్ స్వాతంత్రం, భావప్రకటనా హక్కు ఉన్నా.. అది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉపయోగించకూ డదని హైకోర్టు హితవు చెప్పింది.

# బనకచర్లను ఒప్పుకోం

కోరినట్లు వివరించారు. తమ అభ్యంతరాలను కేంద్రానికి తెలియచేశామని, ఈ అంశంపై సరైన సమయంలో స్పందిస్తామని ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే ఇటువంటి ప్రాజెక్టుల విషయంలో ఏ మాత్రం రాజీపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్ర ఆర్థిక శాఖ ప్రత్యేక సమావేశం : కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పోలవరం–బనకచర్ల రివర్ లింక్ ప్రాజెక్ట్ డీపీఆర్ పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. రూ.81,000 కోట్లతో నిర్మించాలని ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తోంది. ఈ సమావేశంలో పోలవరం– బనకచర్ల రివర్ లింక్ ప్రాజెక్ట్ డీపీఆర్( డిటేయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్)పై చర్చించినట్లు సమాచారం. రూ.81 వేల కోట్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడానికి ఏపీ ప్రయత్నం ప్రయత్నాలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రాజెక్ట్‌తో కలిగి ప్రయోజనాలు వివరిస్తూ డీపీఆర్ రూపొందించారు. ఈ నేపథ్యంలో జూన్ 2న న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు.

ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు ఏపీ అధికారులను ప్రశ్నించగా వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు తెలుస్తుంది. అయితే బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ వ్యతిరేకిస్తోంది. ఈ అంశాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరోవైపు సముద్రంలోకి వెళ్లే జలాలు మాత్రమే వినియోగించుకుని జనకచర్ల రూపొందించామని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఇందులో తెలంగాణకు అభ్యంతరమేంటని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సైతం ప్రశ్నించారు.

గతంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు. ఇప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ కోరిన పూర్తి వివరాలను ఏపీ నీటి పారుదల, ఆర్థిక శాఖల అధికారులు సమర్పించినట్లు తెలిసింది.

# గాజాలో 27 మందిని కాల్చి చంపేసిన ఇజ్రాయెల్ దళాలు

మానవతా సహాయక పంపిణీ కేంద్రంకు వెళుతున్న జనులపై మంగళవారం ఇజ్రాయెల్ దళాలు కాల్పులు జరిపి కనీసం 27 మందిని పొట్టనబెట్టుకుంది. మూడు రోజుల్లో ఇలాంటి ఘటన జరగడం ఇది మూడోది. ఇదిలావుండగా నిర్దేశించిన మార్గంలో కాకుండా వేరే మార్గంలో తమ దళాలను సమీపించిన, హెచ్చరిక కాల్పులను కూడా లెక్కచేయని 'కొంత మంది అనుమానితులను' లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. గాజా దక్షిణ ప్రాంతంలోని సహాయ కేంద్రం వద్ద మానవతా సహాయ పంపిణీ కార్యక్రమం జరుగుతున్నప్పుడు ఈ కాల్పులు జరిగాయి. రఫాలోని గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్(జిహెచ్ఎఫ్) మానవతా సహాయ పంపిణీ కేంద్ర సమీపంలో ఈ దాడులు జరిగాయి. కాగా ఆకలితో అలమటిస్తున్న పౌరులపై ఇజ్రాయెల్ దళాలు ఇలా దాడులు చేయడాన్ని హమాస్ తీవ్రంగా ఖండించింది.

మంగళవారం ఉదయం జరిపిన కాల్పుల్లో కనీసం 27 మంది చనిపోయారని గాజా ఆరోగ్య మంత్రిత్వ రికార్డుల శాఖకు చెందిన జహెర్ అల్‌వహీది తెలిపారు. రఫాలోని ఫీల్డ్ హాస్పిటల్‌లో ఇప్పటి వరకు 184 మంది గాయాలతో చేరారని, వారిలో 19 మంది ఆసుపత్రికి వచ్చేలోగా గాయాలతో చనిపోయారని, మరో ఎనిమిది మంది ఆసుపత్రికి వచ్చాక గాయాలతో చనిపోయారని రెడ్‌క్రాస్ అంతర్జాతీయ కమిటీ ప్రతినిధి హిషాం మ్హన్నా తెలిపారు.

ఇక చనిపోయిన 27 మంది భౌతిక కాయాలని ఖాన్ యూనిస్‌లోని నాసర్ హాస్పిటల్‌కు తరలించారు. సహాయ పంపిణీ కేంద్రం వద్ద తమకు ఎలాంటి పంపిణీ జరగలేదని, అయితే ఏమీ పొందకుండానే తిరిగి వస్తుండగా ఇజ్రాయెల్ దళాలు తమపై నలువైపులా నుంచి కాల్పుల జరిపిందని రషా అల్‌నహాల్ అనే ప్రత్యక్షసాక్షి తెలిపింది.

ఇదిలావుండగా మరింత మంది ఇజ్రాయెలీ బందీలను విడుదల చేయడానికి హమాస్ ఒప్పుకోకపోవడంతో ఇజ్రాయెల్, హమాస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంను మార్చిలో ఇజ్రాయెల్ తృణీకరించింది.

ఇజ్రాయెల్ దాడుల్లో 2023 అక్టోబర్ 7 నుంచి ఇప్పటి వరకు 54వేల పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు.

# గుండెజబ్బుల ప్రమాదం పెంచుతున్న కరోనా..!

## చిన్నపాటి లక్షణాలు కూడా డేంజరేనంటున్న స్టడీస్..!

కరోనా మహమ్మారి 2019 సంవత్సరంలో చైనాలో వెలుగులోకి వచ్చింది. తక్కువ సమయంలోనే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. కొంతకాలంగా సైలెంట్ అయిన వైరస్.. ఇటీవల మళ్లీ విరుచుకుపడుతున్నది. మహమ్మారి వెలుగులోకి వచ్చినప్పటి నుంచి పలు అధ్యయనాలు కరోనా వైరస్ శ్వాసకోశ వ్యాధులకు కారణమైనప్పటికీ.. శరీరంలోని అనేక భాగాలపై దుష్ప్రభావం కలిగిస్తుందని తెలిపాయి. కరోనావైరస్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు నిర్వహించారు. ఇటీవలి ఓ అధ్యయనంలో కొవిడ్‌తో గుండె సంబంధిత సమస్యలతో మరణాలు వేగంగా పెరిగినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు, కార్డియాకరెస్ట్ కేసులు పెరిగాయని పలు నివేదికలు పేర్కొన్నాయి.

**కొవిడ్ కొత్త కోడ్ ఏంటి..?**

వైరస్ వెలుగులోకి వచ్చాక గుండె సంబంధిత మరణాలు పెరిగినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మసాచుసెట్స్‌లో మరణించిన దాదాపు 1.28లక్షల మంది మరణ ధ్రువీకరణపత్రాల డేటాను పరిశోధకుల బృందం విశ్లేషించి హెచ్చరికలు జారీ చేశారు. మహమ్మారి నుంచి 2020 నుంచి 2023 మధ్య గుండె సంబంధిత మరణాల రేటు గణనీయంగా ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగంలో ప్రొఫెసర్, రీసెర్చ్ డైరెక్టర్ జాసన్ హెచ్ వాస్ఫీ



మాట్లాడుతూ కరోనా ఇన్ఫెక్షన్ గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేసిందని గత అధ్యయనాలు స్పష్టం చేశాయన్నారు. వైరస్ ప్రారంభం నుంచి గుండెపోటు, కార్డియాకరెస్ట్‌తో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు గుర్తించామన్నారు. మయోకార్డియల్ ఇన్ఫారక్షన్‌తో ఆసుపత్రిలో చేరే వారి సంఖ్య 20–34శాతం తగ్గిందని ఆసుపత్రి డేటా చూపిస్తుందని, అయితే గుండెపోటు మరణాలు పెరిగాయని.. మహమ్మారి సమయంలో ఇతర ఆరోగ్య సేవల్లో లోపాన్ని హైలెట్ చేస్తుందని అధ్యయనాలు పేర్కొన్నాయి.

**ఆందోళన.. అనారోగ్యం!**

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఓ నివేదిక కోవిడ్–19 బాధిత వ్యక్తులు భవిష్యత్‌లో మూడేళ్ల తర్వాత ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా గుండెపోటు, స్ట్రోక్, అకాల మరణాలు సంభవించే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉంటుందని తెలిపింది. లాస్ ఏంజిల్స్‌లోని సదరన్ కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో పబ్లిక్ హెల్త్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ హూమన్ అల్లే మాట్లాడుతూ.. పాజిటివ్ పరీక్షించినప్పటికీ తీవ్రమైన లక్షణాలు కనిపించని వారికి కూడా హృదయ సంబంధ సమస్యల ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. కరోనావైరస్ కొంతమంది వ్యక్తులకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తున్నట్లు కనిపిస్తోందని పరిశోధకులు పేర్కొన్నారు.

**మట్టి తింటున్నాడు బీ ప్రమాదమా?**

కరోనా ఇన్ఫెక్షన్ మన శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే విషయంపై అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న శాస్త్రవేత్తల బృందం ఇటీవల అధ్యయనంలో ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించి ంది. గర్భదారణకు ముందు, గర్భదారణ సమయంలో కొవిడ్ ఇన్ఫెక్షన్ సంభవిస్తే.. గర్భం దాల్చిన 20వ వారానికి ముందు గర్భస్రావం అయ్యే ప్రమాదం రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. గర్భధారణ సమ యంలో కరోనా ఇన్ఫెక్షన్ గర్భస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతు ందని అధ్యయనాలు చెబుతున్నాయని అమెరికాలోని హ్యూస్టన్‌కు చెందిన ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ మైకేలా సాండోవల్ చెప్పారు. ఈ క్రమంలో మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# పాక్‌లో భూకంపం..
# తప్పించుకున్న 200 పైగా ఖైదీలు



పాకిస్థాన్‌లోని బఛా జైలు పరిసర ప్రాంతంలో భూకంపం రావడంతో 200లకు పైగా ఖైదీలు తప్పించుకున్నారు. సోమవారం ఇక్కడ మూడుసార్లు భూమి కంపించింది. దీంతో జైలులోని కొన్ని గోడలకు పగుళ్లు రాగా.. కొన్ని కూలిపోయాయి. ఈ క్రమంలో 600 నుంచి వెయ్యి మంది ఖైదీలను బ్యారక్‌ల నుంచి వేరే ప్రాంతానికి అధికారులు తరలిస్తుండగా.. ఖైదీలు తప్పించుకున్నారు. పలువురు అధికారుల వద్ద ఉన్న తుపాకులు తీసుకొని కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒక ఖైదీ మృతి చెందగా.. నలుగురు అధికారులు గాయపడ్డారు. ఖైదీల పరారీతో అప్రమత్తమైన అధికారులు తిరిగి ఖైదీలను పట్టుకొనేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకూ 80 మందిని పట్టుకున్నామని.. అందుకు స్థానికుల సహాయం తీసుకున్నట్లు ఓ అధికారి తెలిపారు. ఈ జైలులో ఎక్కువ శాతం మాదకద్రవ్యాల సంబంధిత కేసుల్లోని నేరస్థులు పెద్ద సంఖ్యలో ఉన్నారని మరో అధికారి తెలిపారు. పారిపోయిన వారిలో డ్రగ్స్ నేరస్థులు, మానసికంగా సరిగా లేని వారే అని ఎక్కవు ఉన్నారన్నారు.

# దేశంలో 4026కు
# చేరుకున్న కరోనా కేసులు

ఐదుగురిలో కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో ఒక్కొక్కరి చొప్పున, మహారాష్ట్రలో ఇద్దరు ఉన్నారు. వ్యాధి సంక్రమణ తీవ్రతను గమనిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. పశ్చిమ, దక్షిణ ప్రా ంతాలలో నమూనాల జన్యు శ్రేణిని పరిశీలించినప్పుడు, ప్రస్తుత కేసుల పెరుగుదలకు దారితీసిన వైవిధ్యాలు అంతగా తీవ్రమైనవి కావని, అవి ఓమిక్రాన్ ఉపవైవిధ్యాలు(సబ్ వేరియంట్స్)కు చెందనవి మాత్రమేనని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బెహ్ల్ తెలిపారు. మేము కనుగొన్న నాలుగు రకాలు ఓమిక్రాన్ ఎల్ఎఫ్.7, ఎక్స్ఎఫ్‌జి, జెన్.1, ఎన్‌బి 1.8.1 ఉపరకాలు (సబ్ వేరియంట్స్). మొదటి మూడు రకాల కేసులు పెద్ద సంఖ్యలో కనుగొనట్టు ఆయన వివరించారు. 'జాగురుకతతో ఉండండి, అంతేకాని ఆందోళన చెందాల్సిన పనిలేదు' అని డాక్టర్ బెహ్ల్ అన్నారు.

# ఎర్రగడ్డ ఆసుపత్రిలో ఫుడ్ పాయిజన్


**- ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి**

**- విషమం 70మంది మానసిక రోగులకు అస్వస్థత**



ఫుడ్ పాయిజన్ కావడంతో ఓ మానసిక రోగి మృతిచెందిన సంఘటన ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రిలో మంగళవారం చోటుచేసుకుంది. మరోముగ్గురు సతీష్ (33), కరుణ్ రెడ్డి (35), ఎల్లయ్య (43) పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రిలో ఉన్న రోగులు 70మందికి భోజనం చేసిన తర్వాత వాంతులు చేసుకుని అస్వస్థతకు గురికావడంతో వెంటనే సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. ఇందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అందులో చికిత్స పొందుతూ కరుణ్ అనే మానసిక రోగి మృతిచెందగా, మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, డిఎంహెచ్ఓ వెంకటి ఆస్పత్రిలో చికి త్స పొందుతు వారిని పరామర్శించారు. వైద్యులను ఆడిగి వారి ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా మానసిక రోగుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఆర్ఎంఓ ఫిర్యా దు మేరకు ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయిన మానసిక రోగి గుండెపోటు(కార్డియాక్ అరెస్)తో చనిపోయారని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఫుడ్ పాయిజన్ అయిన 35 మంది మానసిక రోగులు చికిత్స అందించామని, వారందరూ ఆరోగ్యంగానే ఉన్నారని పేర్కొన్నారు.

# ఆ మాత్రలు.. అసలే వద్దు!



గర్భ నిరోధక మాత్రలు తీసుకొనే మహిళల్లో క్రిప్టోజెనిక్ స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తాజా పరిశోధన ఒకటి వెల్లడించింది. సింథటిక్ ఈస్ట్రోజన్, ఎథినిల్ ఈస్ట్రడియాల్, ప్రొజెస్టిరాన్ ఉండే ఈ మాత్రలు.. ఆడవాళ్ల ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని సదరు సర్వే హెచ్చరించింది. మెదడుకు రక్త ప్రవాహం తగ్గడం వల్ల వచ్చే క్రిప్టోజెనిక్ స్ట్రోక్స్‌తోపాటు అనేక అనారోగ్య సమస్యలను తెచ్చిపెడుతుందని చెబుతున్నది. 'యూరోపియన్ స్ట్రోక్ ఆర్గనైజేషన్'లో ఈ సర్వేకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 18 నుంచి 49 ఏళ్ల వయసు మహిళల్లో క్రిప్టోజెనిక్ స్ట్రోక్స్ రావడానికి గల కారణాలపై యూరోపియన్ యూనియన్‌కు చెందిన పరిశోధకులు ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఇందులో 13 వేర్వేరు యూరోపియన్ దేశాల నుంచి క్రిప్టోజెనిక్ ఇస్కిమిక్ స్ట్రోక్ ఉన్న 608 మంది రోగులు పాల్గొన్నారు. వారి హెల్త్ ట్రాక్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన అధ్యయనకారులు.. మిగతా వారితో పోలిస్తే గర్భ నిరోధక మాత్రలు వాడిన మహిళలకు క్రిప్టోజెనిక్ స్ట్రోక్ వచ్చే అవకాశం మూడురెట్లు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఇక గర్భధారణ నివారణకు మాత్రలు తీసుకోవడం కేవలం తాత్కాలిక పద్ధతి మాత్రమేననీ, అయినా కొందరు వీటిని తరచుగా తీసుకుంటున్నారని వారు వెల్లడించారు. ఫలితంగా మహిళల్లో అనేక రకాల సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయని చెబుతున్నారు. ఈ మాత్రలు మహిళల శరీర పనితీరును తీవ్రంగా ప్రభావితం చేస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని తీసుకున్న తర్వాత కొందరిలో తీవ్రమైన ఒత్తిడి కనిపిస్తుంది. వికారం, తలనొప్పి లాంటి సమస్యలు వేధిస్తాయి. హార్మోన్లలో అసమానతలు ఏర్పడి.. రుతుక్రమంలోనూ మార్పులు వస్తాయి. అధిక రక్తస్రావం, ఎక్కువ రోజులపాటు రుతుస్రావం లాంటి సమస్యలు ఏర్పడుతాయి. ఇక వీటిని ఎక్కువగా తీసుకుంటే.. భవిష్యత్తులో పిల్లలు పుట్టే అవకాశం లేకుండాపోయే ప్రమాదం కూడా ఉందని అధ్యయనకారులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఈ మాత్రలను తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి తెలుసుకున్న తర్వాతే.. వీటిని వాడాలని అంటున్నారు.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..



# చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి లో నిలిచిపోయిన మురికి నీరు...

### నేటికీ తొలగించని జిహెచ్ఎంసి. ఎమ్మెల్యే కార్పొరేటర్...

**శేర్లింగంపల్లి చందానగర్. ఈరోజు తెలంగాణ. జూన్ 3**బి ఆర్ఎస్ నేత రవికుమార్ డిమాండ్... రంగారెడ్డి జిల్లా.పాపిరెడ్డికాలాని చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో నిండిన వర్షపు నీటిని పర్యవేక్షించిన బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు రవి యాదవ్ పర్యవేక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శేరిలింగంపల్లి 106 డివిజన్లో సకల సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్న మీసాలకు సంపంగి నూనె రుద్దుకున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కార్పోరేటర్ కొమ్మక్కై చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిన తొలగించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు, ఇందులో మొరిగే కుక్కల లాగా ప్రజల సమస్యలు పరిష్కరించకుండా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ తో పాటు డిప్యూటీ కమిషనర్ వ్యవహారం ప్రజలకు నచ్చడం లేదని తెలుస్తోంద న్నారు, ఆరంభ టౌన్షిప్ లో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ పలు అక్రమాలకు పాల్పడి ఆటల స్థలాన్ని ఆక్రమించుకొని దాంట్లో కాలువ తీసి గోపి చెరువు తూముని మూసివేశాడని తెలిపారు, గోపీ చెరువును మినీ ట్యాంకుబండ్ గా మారుస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మినీ ట్యాంక్ బండ్ డబ్బులను సొంత ప్రయోజనాలకు వాడుకున్నాడని దుయ్యబట్టారు, రాజీవ్ గృహకల్పలో కనీసం వాహనాల పార్కింగ్ లేకుండా విచ్చలవిడిగా నిర్మాణాలు చేపట్టడంతో వాహన యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రాత్రి సమయాలలో గంజాయి మత్తు తాగే కొంతమంది యువకులు రాత్రి రెండు మూడు గంటల సమయంలో రోడ్లపై తిరుగుతున్న పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబడ్డారు, సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తక్షణమే చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని ఆయిల్ ఇంజన్ల ద్వారా తొలగించడానికి పంపులు ఫిట్టింగ్ చేసి సిద్ధం చేశారు, దీంతో ఉద్యోగస్తులకు వాహన యజమానులకు ఇబ్బందులు కలగకుండా%ు% ఉంటాయని పేర్కొన్నారు, ఇక్కడ ఖాళీ స్థలాలు కనబడితే అక్కడ కార్పొరేటర్ ఉదయం నాస్టా మధ్యాహ్నం భోజనం రాత్రిపూట ఫుల్ భోజనం లాగా భూములను తింటున్నాడని వ్యాఖ్యానించారు, ఇందులో కొంతమంది మహిళలు ఉన్నట్లు రవి కుమార్ దృష్టికి వచ్చిందని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు, పాపి రెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతాలలోని వాంబే కాలనీలలో ఇండ్లపై నుండి మురుకు నీరు రోడ్లపై ఏరులై పారుతున్న స్థానిక కార్పొరేటర్ పట్టించుకోకుండా అంతా అభివృద్ధి నేనే చేశానని చెప్పుకొని తిరగడం సిగ్గుచేటన్నారు, సిసి రోడ్లు, కార్యకర్తల ఇండ్ల ముందు వాకిండ్లను సిమెంట్తో శుభ్రం చేయడం ఇదే అభివృద్ధిగా ఆయనకు కనబడుతుంది, టిఆర్ఎస్ కార్యకర్తలు పక్కన పెట్టి అసలైన టిఆర్ఎస్ కార్యకర్తలను నమ్ముకున్నాలని ఆయన కోరారు, గతంలో పనిచేసిన టిఆర్ఎస్ కార్యకర్తలు వాడు మెంబర్లు అవినీతికి పాల్పడి ఒక్కొక్క ఇంట్లో పదివేల రూపాయలు చొప్పున వసూళ్లు చేసిన ఘనత వాళ్లకు దక్కిందని అలాంటి దాన్ని బయటకు తీసి తాటా తీస్తామని హెచ్చరించారు, మహిళలకు భూములు ఆక్రమించుకోవడం, అలవాటు పడిందన్నారు, ఒక్కొక్క మహిళా మూడు నుండి నాలుగు ఇండ్ల వరకు కబ్జాలకు గురిచేసి మళ్లీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా స్వాధీనం చేసుకున్నారని ఆయన దుయ్యబడ్డారు, ఇలాంటి వారికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బ్యాంకులు లోన్ సౌకర్యం ఇవ్వకుండా మధ్యవర్తుల్లో గా పని చేసే మహిళలను తన దృష్టికి తీసుకురావాలని అప్పుడు నేను యాక్షన్ తీసుకుంటామన్నారు, ఇందులో రవికుమార్ యాదవ్ తో పాటు పార్టీ నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని



# భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం.

### భూ భారతి చట్టంపై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరేఖపూడి గాంధీ ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి




**శేర్లింగంపల్లి ఈరోజు తెలంగాణ. జూన్ 3**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదోడి లో గల జిహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయంలో శేరిలింగంపల్లి మండల్ తహసీల్దార్ , డిప్యూటీ కలెక్టర్ వెంకా రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరేఖపూడి గాంధీ గారు, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ గారు,శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారితో కలిసి పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు,భూ స్వభావం తప్పులు,నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్,పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. గ్రామ గ్రామనా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నారని ప్రతిఒక్కరూ క్షేత్రస్థాయిలో వారికి ఉన్నటువంటి సమస్యను సంబంధిత అధికారులకు తెలిపినట్లైతే సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టం రూపొందించారని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాలకతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్ర రెడ్డి, రెవెన్యూ డిపార్ట్మెంట్ స్టాఫ్, సీనియర్ నాయకులు హనుమంత్ నాయక్, తిరుపతి,శేఖర్,సుమన్, ప్రసాద్,రాజు,శ్రీను,గోవింద్, యాదయ్య ,గోవర్ధన్ సీనియర్ నాయకులు,స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన రామ దర్బార్ ప్రతిష్ట కార్యక్రమం..

అయోధ్యలో కొలువైన బాలరామయ్యను చూసేందుకు కోట్లాది రామ భక్తులు అయోధ్యకు చేరుకుంటున్నారు. అయితే జూన్ 5వ తేదీన అయోధ్యకు రావద్దని ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయ నిర్వాహకులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ భక్తులకు ఈ విషయం చెప్పారు. రామ దర్బార్ లో విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కోసం ప్రణాళికలు రూపొందించుకుని భక్తులు అయోధ్యకు రావద్దన్నారు. ఎందుకంటే వాతావరణం దృష్ట్యా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం లేదని తెలిపారు.%ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిర నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇప్పుడు ఆలయంలో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుంది. 2024 జనవరి 22న గర్భ గుడిలో బాల రామయ్య విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఇప్పుడు రెండవ ప్రాణ ప్రతిష్ఠ వేడుక ఈ రోజు నుంచి ప్రారంభమైంది, ఇది జూన్ 5న రామ్ దర్బార్ లోని విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠతో పూర్తవుతుంది. గంగా దసరా కూడా జూన్ 5న జరుపుకోనున్నారు. అయితే రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ ఆలయంలో జరుగుతుంది. ఈ సమయంలో భక్తులు రామ దర్భార్ ను దర్శనం చేసుకోలేరు.

రామ దర్భార్ ను చూసేందుకు ప్రణాళిక వేసుకుంటున్న భక్తులు ఈ నెల 5న భక్తులు అయోధ్యకు రావద్దని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే వాతావరణం దృష్ట్యా రామ దర్భార్ ప్రతిష్ఠ సమయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం లేదని ఈ కార్యక్రమం కోసం ఎవరినీ ఆహ్వానించలేదని చెప్పారు. ఆయన సోషల్ మీడియా ద్వారా భక్తులను కోరారు. అయితే.. భక్తులు యధావిధిగా బాల రామయ్యను దర్శనం చేసుకోవచ్చని ఆయన అన్నారు. అంతేకాని



ప్రత్యేక ప్రణాళికతో మాత్రం భక్తులు అయోధ్యకు రావద్దని అభ్యర్థించారు. రామమందిరం మొదటి అంతస్తులో రామ దర్బార్‌తో పాటు.. ఆలయ ప్రాంగణంలో మిగిలిన 6 దేవాలయాలను కూడా ప్రతిష్టించనున్నారు. ఇవి గణేశుడు, శివుడు, భగవతి, హనుమంతుడు, సూర్యుడు, అన్నపూర్ణ దేవి సహా శ్రీ విష్ణువు అవతారంలోని మిగిలిన విగ్రహాలను ప్రతిష్టించనున్నారు. వీటికి సంబంధించిన ఆచారాలు ఈరోజు (జూన్ 3వ తేదీ మంగళవారం) నుంచి ప్రారంభమయ్యాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు.

# నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తం



**ఈరోజు తెలంగాణ జూన్ 3 నర్సింహులపేట మండల ప్రతినిధి కొమిరే యాకయ్య**రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాన్ని స్థానికంగా ఉత్పత్తి చేసి అందించడానికి జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమాన్ని మంగళవారం రోజున నర్సింహులపేట రైతు వేదిక నందు మండలంలోఎంపిక చేసిన రైతులకు వరి వరంగల్-44, వరంగల్1355 మరియు వరంగల్ 1246, పెసర ఎం ఎం జి 385 రకాలను అందించడం జరిగింది. మొత్తం నర్సింహులపేట మండలంలో 27 కిట్లను రైతులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిషోర్ కుమార్ మరియు మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు శరత్ చంద్ర, బాబు, కళ్యాణి మరియు సమ్మతి రైతులు పాల్గొనడం జరిగింది.

# అయ్యో ఎంత ఘోరం.. లేడీ టిక్‌టాక్ స్టార్ దారుణ హత్య..! అసలేం జరిగిందంటే..



పాకిస్థాన్ లో 17 ఏళ్ల లేడీ టిక్‌టాక్ స్టార్ సానా యూసుఫ్ దారుణ హత్యకు గురైంది. సనా యూసుఫ్‌ను ఇస్లామాబాద్‌లోని తన ఇంట్లోనే గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. పోలీసులు దీన్ని పరువు హత్యగా భావిస్తున్నారు. పాకిస్తాన్ బ్రాడ్‌కాస్ట్ సమా టీవీ ప్రకారం..ఇస్లామాబాద్, జూన్ 3: పాకిస్తాన్‌లో దారుణం చోటు చేసుకుంది. 17 ఏళ్ల లేడీ టిక్‌టాక్ స్టార్ సానా యూసుఫ్ దారుణ హత్యకు గురైంది. సానా యూసుఫ్‌ను ఇస్లామాబాద్‌లోని తన ఇంట్లోనే గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. పోలీసులు దీన్ని పరువు హత్యగా భావిస్తున్నారు. పాకిస్తాన్ బ్రాడ్‌కాస్ట్ సమా టీవీ ప్రకారం.. కల్చర్, లైఫ్‌స్టైల్, యువత సాధికారతపై 17 ఏళ్ల సానా యూసుఫ్ తరచూ టిక్‌టాక్‌లో వీడియోలు పెడుతూ ఉంటుంది. ఈ టీనేజ్ ఇన్‌ఫ్లుయెన్సర్ చేసే వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. అయితే సోమవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆమె ఇంట్లోకి చొరబడి తుపాకీతో షూట్ చేశాడు. అనంతరం దుండగుడు అక్కడి నుంచి పరార్ అయ్యాడు.సనా యూసఫ్ పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని చిత్రాల్ అనే ప్రాంతానికి చెందిన అమ్మాయి. టిక్‌టాక్ వీడియోల ద్వారా ఆమె చాలా పాపులర్ అయ్యింది. స్థానికగా సనా సామాజిక కార్యకర్తగా కూడా వ్యవహరిస్తుంది. మహిళా హక్కులు, సంస్కృతి, విద్యా వంటి విషయాలపై తరచూ వీడియోలు చిత్రీకరిస్తూ ఉంటుంది. ముఖ్యంగా యువత కోసం గట్టి గొంతుక వినిపించింది. దీంతో సనా వీడియోలు నెట్టింట తెగ పాపులర్ అయ్యాయి. ఇన్‌స్టాలో ఆమెకు 5 లక్షలకుపైగా ఫాలోవర్ల ఉన్నారు. సనా ప్రస్తుతం మెడిసిన్ ఫస్ట్ ఇయర్ చదువుతుంది. చూసేందుకు సనా పాక్ నటి హనియా ఆమిర్‌ను పోలి ఉంటుంది. ఇస్లామాబాద్‌లోని సెక్టార్ జీ13లోని సనా ఇంటికి అతిథిగా వచ్చిన వ్యక్తి బయట కొద్దిసేపు ఆమెతో మాట్లాడి ఆ తర్వాత ఇంట్లోకి వెళ్లారు. అక్కడే అతడు గన్‌తో కాల్పులకు పాల్పడ్డాడు. దీనిపై అక్కడి పోలీసులు విచారణ చేపట్టారు. నిండితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు అక్కడి మీడియా కథనాలు వెల్లడించాయి. హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# భారీగా పెరగనున్న ఉల్లిపాయ, టమాటా ధరలు! అక్కడ వర్షాలే కారణం..?



భారీ వర్షాల వల్ల ఉల్లిపాయలు, టమాటాల పంటలు దెబ్బతిన్నాయి. దీనివల్ల సరఫరా తగ్గి, ధరలు పెరుగుతున్నాయి. జూన్ నెలలోనే టమాటా ధరలు రూ. 24 నుండి రూ. 30 కి పెరిగాయి. రాబోయే రెండు వారాల్లో రెట్టింపు కావచ్చునని అంచనా.ప్రస్తుతం కాస్త చౌకగా లభిస్తున్న ఉల్లిపాయ, టమాటాలు మరికొన్ని రోజుల్లో భారీగా ధర పెరిగే అవకాశం ఉంది.
మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా ఉల్లిపాయ, టమోటా పంటలు దెబ్బతిన్నాయి. దీని కారణంగా టమాటాలు, ఉల్లిపాయల సరఫరా తగ్గింది. దీని ప్రభావం ధరలలో కనిపిస్తుంది. జూన్ లోనే టమోటా ధర రిటైల్‌లో రూ.24 నుండి రూ.30కి పెరిగింది. ఇది రాబోయే రెండు వారాల్లో రెట్టింపు అవుతుందని, నెలలో రూ.80 నుండి రూ.100కి చేరుకుంటుందని అంచనా. మరోవైపు, ఉల్లిపాయల ధరలు కూడా కిలోకు రూ.6 పెరిగాయి. రాబోయే ఒక నెలలో ఉల్లిపాయ ధర రూ.50కి చేరుకోవచ్చు.
నిజానికి మే నెల రెండవ పక్షం రోజుల్లో మహారాష్ట్రలో ఉల్లిపాయ ధరలలో 20 శాతం పెరుగుదల కనిపించింది. దీని ప్రభావం దేశంలోని ఇతర మార్కెట్లలో లేదా దేశ రాజధాని ఢిల్లీలో కనిపిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఉల్లిపాయ, టమాటా రెండింటి పంట చాలా దారుణంగా ఉంది. భారీ వర్షాల ప్రభావం సరఫరాపై కూడా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో, ఉల్లిపాయ, టమాటా ధరలు మరింత పెరగవచ్చు.ఢిల్లీలో ఉల్లిపాయ, టమాటా ధరలు ఎంత పెరిగాయి. గత రెండు రోజుల్లో అంటే జూన్ 1, 2 తేదీలలో ఉల్లిపాయ, టమాటా ధరలు 40 నుండి 50 శాతం పెరిగాయి. మే 31న దేశ రాజధాని ఢిల్లీలో ఉల్లిపాయ రిటైల్ ధర కిలోకు రూ. 20 ఉండగా, జూన్ 2న అది కిలోకు రూ. 30కి పెరిగింది. మరోవైపు, గత నెల చివరి రోజున టమాటా రిటైల్ ధర కిలోకు రూ.20గా ఉండగా, జూన్ 2న అది కిలోకు రూ.35కి పెరిగింది.

# 8 ఏళ్ల నిరీక్షణకు తెర.. ఆర్సీబీకి తొలి ఐపీఎల్ టైటిల్





8 ఏళ్ల నిరీక్షణకు తెర.. ఆర్సీబీకి తొలి ఐపీఎల్ టైటిల్ %ళూా% 2025 : ఐపీఎల్‌లో ఛాంపియన్‌గా నిలవాలనుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(%=జదీ%) కల నెరవేరింది. మూడుసార్లు ఆఖరి మెట్టుమీద తడబడిన ఆర్సీబీ ఎట్టేలకు ట్రోఫీని ముద్దాడింది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్ 6 పరుగుల తేడాతో ఓడించి విజేతగా అవతరించింది. ఐపీఎల్‌లో ఛాంపియన్‌గా నిలవాలనుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు() కల నెరవేరింది. మూడుసార్లు ఆఖరి మెట్టుమీద తడబడిన ఆర్సీబీ ఎట్టేకేలకు ట్రోఫీని ముద్దాడింది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్( 6 పరుగుల తేడాతో ఓడించి విజేతగా అవతరించింది. విరాట్ కోహ్లీ(43), జితేశ్ శర్మ(24) మెరుపులతో 190 రన్స్ కొట్టిన బెంగళూరు.. కృనాల్ పాండ్యా(2-17) రాణించడంతో పంజాబ్‌ను కట్టడి చేసింది. శశాంక్ సింగ్(61 నాటౌట్) చివరిదాకా పోరాడినా ఓటమిని తప్పించలేకపోయాడు. చివరి ఓవర్లో శశాంక్ 22 సిక్సర్లతో చెలరేగినా.. బెంగళూరు విజయం ఖాయమైంది. సాలా కప్ నమదే అంటూ ఐపీఎల్ బరిలో నిలిచే ఆర్సీబీ తమ కలను సాకారం చేసుకుంది. ఆరంభ సీజన్ నుంచి ట్రోఫీ కోసం చకోర పక్షిలా ఎదురుచూసిన ఆ జట్టు 18వ సీజన్‌లో ఛాంపియన్‌గా అవతరించింది. ఉత్కంఠ పోరులో పంజాబ్ కింగ్స్‌ను మట్టికరిపించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. దాంతో, రెండోసారి ఫైనల్ చేరిన పంజాబ్‌కు గుండెకోత తప్పలేదు.బెంగళూరు నిర్దేశించిన భారీ ఛేదనలో పంజాబ్ ఓపెనర్లు దూకుడుగా ఆడారు. ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న ప్రియాన్ష్ ఆర్య(24) బౌండరీలతో విరుచుకుపడ్డాడు. అయితే.. ప్రభ్‌సిమ్రన్(26) సింగ్‌కు 9 పరుగుల వద్ద లైఫ్ లభించింది. హేజిల్‌వుడ్ ఓవర్లో అతడిచ్చిన సులువైన క్యాచ్‌ను షెపర్డ్ నేలపాలు చేశాడు. చేతుల్లో పడిన బంతిని ఒడసి పట్టుకోలేకపోయాడు. ఆ తర్వాత హేజిల్‌వుడ్ ఓవర్లో వరుసగా 2 ఫోర్లు బాదిన ప్రియాన్ష్.. చివరకు అతడి ఓవర్లోనే వెనుదిరిగాడు. పవర్ ప్లేలో 52 రన్స్ చేసిన పంజాబ్ పటిష్ట స్థితిలో ఉంది. కానీ, కృనాల్ పాండ్యా ఓవర్లో ప్రభ్‌సిమ్రన్ భువనేశ్వర్‌కు తేలికైన క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం వచ్చిన వచ్చిన శ్రేయాస్ అయ్యర్ (1) నిరాశపరిచాడు. క్వాలిఫయర్ 2లో అజేయ అర్ధ శతకంతో జట్టును గెలిపించిన అతడు షెపర్డ్ బౌలింగ్‌లో బంతిని థర్డ్ మ్యాన్ దిశగా ఆడబోయి వికెట్ కీపర్ జితేశ్ చేతికి చిక్కాడు. ఆ షాక్ నుంచి తేరుకునే లోపే ఇంగ్లిస్‌ను కృనాల్ ఔట్ చేయగా 94 వద్ద నాలుగో వికెట్ పడింది.

**8 ఏళ్ల నిరీక్షణకు తెర.. ఆర్సీబీకి తొలి ఐపీఎల్ టైటిల్**

ఐపీఎల్‌లో ఛాంపియన్‌గా నిలవాలనుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కల నెరవేరింది. మూడుసార్లు ఆఖరి మెట్టుమీద తడబడిన ఆర్సీబీ ఎట్టేలకు ట్రోఫీని ముద్దాడింది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్)ను 6 పరుగుల తేడాతో ఓడించి విజేతగా అవతరించింది. %ళూా% 2025 : ఐపీఎల్‌లో ఛాంపియన్‌గా నిలవాలనుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(%=జదీ%) కల నెరవేరింది. మూడుసార్లు ఆఖరి మెట్టుమీద తడబడిన ఆర్సీబీ ఎట్టేకేలకు ట్రోఫీని ముద్దాడింది. అహ్మదాబాద్‌లో ఉత్కంఠగా సాగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి విజేతగా అవతరించింది. విరాట్ కోహ్లీ(43), జితేశ్ శర్మ(24) మెరుపులతో 190 రన్స్ కొట్టిన బెంగళూరు.. కృనాల్ పాండ్యా(2-17) రాణించడంతో పంజాబ్‌ను కట్టడి చేసింది. శశాంక్ సింగ్(61 నాటౌట్) చివరిదాకా పోరాడినా ఓటమిని తప్పించలేకపోయాడు. చివరి ఓవర్లో శశాంక్ 22 సిక్సర్లతో చెలరేగినా.. బెంగళూరు విజయం ఖాయమైంది.










## ఎడిటోరియల్

# సైకిల్‌తో ఆరోగ్యానికి లింకు!

%బాల్యంలో సైకిల్‌ను అబ్బురంగా చూసి, మురిసి, నడిపించే ప్రయత్నాలు చేసి, అనుబంధాన్ని పెంచుకొని, గాయాలు చేసుకొన్న గుర్తులు ఎన్నెన్నో. సామాన్యుడి పుష్పక విమానం, పేదోడి రవాణా ద్విచక్ర వాహనం సైకిల్ లేదా బైసికిల్. అందరికీ అందుబాటు ధరల్లో లభించే ఘన చరిత్ర సైకిల్‌ది. చూడడానికి సరళంగా కనిపిస్తూ, యజమాని ఆరోగ్యాన్ని కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు గొడుగులు పడుతూ, సంతోషాల విందులు వడ్డిస్తూ, ప్రకృతి అందాలను పరిచయం చేస్తూ, పరిశుద్ధ గాలిని అందిస్తూ, హరిత అభివృద్ధికి దోహదపడుతూ, సాహస క్రీడలకు ఉపకరిస్తూ మనకుటుంబాలతో అమూల్య బంధాలను పెనవేసుకున్నది మనం అమితంగా ప్రేమించే సైకిల్. మానవాళికి పలురకాల అమూల్య సేవలను అందిస్తున్న సైకిల్ ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస 2018లో తీసుకున్న తీర్మానం ప్రకారం ఏటా 03 జూన్ రోజున ప్రపంచ సైకిల్ దినోత్సవం లేదా వరల్డ్ బైసికిల్ డే పాటించడం ఆనవాయితీగా మారింది.శిలాజ ఇంధనాలను వినియోగించే మోటారు సైకిల్ లేదా బైక్, కారు, బస్సు లాంటి వాహనాల వినియోగం పెరగడంతో పర్యావరణంలో కార్బన్ ఉద్గారాల పెరిగి భూతాపం లాంటి పలు విపత్తులకు దారి తీస్తున్న వేళ, మనకు ఆరోగ్య ప్రదాయిగానే కాకుండా పర్యావరణ హితం కోసం ఉపయోగపడుతున్న సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించడం, ఇతర వాహనాల వినియోగాన్ని తగ్గించడం, సుస్థిరాభివృద్ధికి ఉపయోగపడడం, రేపటి తరానికి సైకిల్ ఉపయోగాలను వివరించడం లాంటి లక్ష్యాలను ప్రపంచ సైకిల్ దినోత్సవం వేదికలు దోహదపడుతున్నాయి. 2025 ప్రపంచ సైకిల్ దినం ఇతివృత్తంగా ఆరోగ్యం, సమానత్వం, సుస్థిరాభివృద్ధికి సైకిల్ వినియోగం అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది.

1817లో 'కార్ల్ వాన్ డ్రైస్' అనే వ్యక్తి సైకిల్‌ను కనుగొని, దానికి 'దండీ హార్స్' లేదా లవుఫ్‌మెషిన్ లేదా స్విఫ్ట్‌వాకర్ అని నామకరణం చేశాడు. 1880ల్లో బ్రిటీష్ పాలకుల సరదా వాహనంగా భారత్‌లోకి ప్రవేశించిన సైకిల్, అనతి కాలంలోనే ప్రజాదరణ పొందడం, 1900 ల్లో మధ్య తరగతి/ అధిక ఆదాయ వర్గాల మన్ననలు పొందింది. 1923లో ముంబాయ్‌లోని యువకులు సాహసోపేతంగా 70,000 కి.మీ సైకిల్ యాత్రను 5 ఏండ్ల పాటు నిర్వహించి ప్రపంచ పర్యాటన చేయడంతో ప్రజల దృష్టి సైకిల్‌పై పడింది.1930ల్లో భారత ప్రభుత్వం సైక్లింగ్‌ను క్రీడగా భారత సైక్లింగ్ ఫెడరేషన్ వేదిక గుర్తించింది.1950 ల్లో భారత్‌లో అట్లాస్ సైకిల్స్ తయారీ పరిశ్రమ నెలకొల్పారు. నేడు అన్ని వర్గాల, వయస్సుల వారితో సైకిల్ ఒక విడదీయరాని సంబంధాన్ని ఏర్పరచుకుంది. డిజిటల్ యువతలోనే కాదు, తల్లిదండ్రుల్లో కూడా సైకిల్ పట్ల కొంత నిరాదరణ నెలకొని ఉంది. మోటారు వాహనాల వరదలో సైకిల్ కొట్టుకుపోతున్నది. సైకిల్ ఛైయిన్ తెగిపోతున్నది. సైకిల్‌పై తల్లిదండ్రులకే ప్రేమ సన్నగిల్లుతున్న వేళ నేటి పిల్లలు, యువత కూడా సైక్లింగ్‌పట్ల ఆసక్తి చూపడం లేదు. మన ఆరోగ్యం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఉపకరిస్తున్న సైకిల్‌కు పూర్వ వైభవం తేవడానికి నేటి పెద్దలు పూనుకోవాలి. రేపటి ఆరోగ్యకర సమాజ స్థాపనకు విత్తులు నాటాలి.

# వలసల పేరిట విలువలపై ఉక్కుపాదం!



ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ నేతృత్వంలోని అసోం ప్రభుత్వం సరియైన పత్రాలు లేని విదేశీయులను బంగ్లాదేశీయులకు వెనక్కి పంపించే ప్రయత్నాలను ఇటీవల వేగవంతం చేసింది. విదేశీయులుగా ప్రకటించిన వారిని వెనక్కి పంపించేయాలని 2025 ఫిబ్రవరి 4న సుప్రీం కోర్టు సైతం సమర్థించిన ఈ విధానం బంగ్లాదేశ్ ప్రభుత్వంతో అధికారిక సమన్వయంతో అమలు చేయకపోవడం వల్ల తీవ్ర వివాదానికి దారితీస్తోంది. అంతేకాకుండా అంతర్జాతీయ నిబంధనలకు కట్టుబడి ఉండకపోవడం వెనక్కి తిప్పి పంపించడానికి అసోం కేంద్రంగా ఎంచుకోవడం మానవత్వానికి సంబంధించి విస్తృతమైన పరిణామాలు ఈ ప్రాంతంలో ఉనికికి సంబంధించిన విధానాలపై ప్రశ్నలను కూడా లేవనెత్తుతున్నది. విదేశీ పౌరులు ముఖ్యంగా సరియైన పత్రాలులేని వలసదారులను తిప్పి పంపించడానికి అంతర్జాతీయ నిబంధనలు, సంప్రదాయాలు ఉన్నాయి.మానవ హక్కులు, గౌరవం, ద్వైపాక్షిక సహకారాలకు ఇవి ప్రాధాన్యత ఇస్తున్నాయి. 1951 నాటి శరణార్థుల ఒప్పందం, అలాగే 1967 నాటి దాని ప్రోటోకాల్ భారత్‌కు వర్తించవు. ఎందుకంటే వాటిపై అది సంతకం చేయలేదు. వేధింపులు, చిత్రహింసలు లేదా ప్రాణహాని ప్రమాదాలు ఎదుర్కొనే దేశాలకు శరణార్థులను తిప్పి పంపరాదని ఈ ఒప్పందంలో ఉద్దేశిస్తున్నాయి. అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల డిక్లరేషన్ (1948), పౌర రాజకీయ హక్కులకు సంబంధించిన అంతర్జాతీయ ఒడంబడిక( %×తివతీఅఫఅశీఖుశ్రీ ˉతీమ్ఖఎ%) (1966) కూడా జీవించే హక్కు, స్వేచ్ఛ, ఏకపక్ష నిర్బంధంనుంచి రక్షణను నొక్కి చెబుతున్నాయి. సరియైన పత్రాలు లేని వారికి కూడా ఇవి వర్తిస్తాయి.చట్టబద్ధమైన తరలింపునకు కొన్ని అంతర్జాతీయ నిబంధనలు ఉన్నాయి.అవేమిటంటే ఏ వ్యక్తినైతే వెనక్కి పంపిస్తున్నారో అతని జాతీయతను సంబంధిత దేశంతో దౌత్యమార్గాల ద్వారా ధ్రువీకరించుకోవాలి. అలాగే తమను విదేశీయులుగా ప్రకటించడంపై అప్పీలు చేసుకునే హక్కుతోపాటుగా న్యాయపరమైన చర్యలకు వలసదారులకు అవకాశం ఉండాలి. చివరగా వలసదారుల తరలింపు అనేది వారిని స్వీకరించే దేశంతో సమన్వయంతో పాటుగా వారి రక్షణ, గౌరవప్రదమైన తరలింపును కలిగి ఉండాలి. అలాగే వలసదారులను జనసంచారం లేని ప్రాంతాలు లేదా ఘర్షణలు జరిగే ప్రాంతాల్లో వదిలేయడం లాంటివి లేకుండా తరలింపు ఉండాలి. అయితే భారత దేశం అనుసరిస్తున్న వలసదారులను వెనక్కి పంపించే విధానం ఈ నిబంధనలకు భిన్నంగా ఉంది.

వలసదారుల తరలింపునకు సంబంధించి అధికార ఒప్పందాలు లేకుండా భారత్ బంగ్లాదేశ్ సరిహద్దు గుండా జనాన్ని బలవంతంగా తరలించడం ద్వారా భారత్ ప్రాణహాని ఉన్న దేశానికి వ్యక్తిని తిప్పి పంపకూడదన్న సూత్రాన్ని ఉల్లంఘించడమే కాకుండా మానవతా సంక్షోభాన్ని సృష్టిస్తోంది. ఈ విధానంపై 2025 మే 8న ఆందోళన వ్యక్తం చేసిన బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ తరలింపునకు సంబంధించిన నిబంధనలకు కట్టుబడి ఉండాలని భారత్ విజ్ఞప్తి చేసింది. పారదర్శకత, సమన్వయం లేకపోవడంతోపాటు వెనక్కి తిప్పి పంపేవారిని కళ్లకు గంతలు కట్టడం, చేతులకు బేడీలు వేయడం వంటివి చేస్తున్నారన్న వార్తలు మానవ నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని విమర్శలకు కారణమవుతున్నాయి. జనసంచారం లేని ప్రాంతంలోకి వ్యక్తులను బలవంతంగా తరలించడం మానవ హక్కులకు వ్యతిరేకమని ఎందుకంటే అవి వారి ప్రాణాలకు ముప్పు కావడమే కాకుండా దౌత్యపరమైన ఒడంబడికలకు వ్యతిరేకమని అసోం విదేశీ ట్రిబ్యునల్ మాజీ సభ్యుడు శిశిల్‌డే అంటున్నారు.ఢిల్లీ, గుజరాత్, రాజస్తాన్ లాంటి రాష్ట్రాల నుంచి సరియైన పత్రాలులేని వలసదారులను బంగ్లాదేశ్‌తో విశాలమైన సరిహద్దు కలిగి ఉన్న పశ్చిమ బెంగాల్ ద్వారా కాకుండా అసోం, త్రిపుర మార్గాల ద్వారా వెనక్కి పంపించాలన్న నిర్ణయం గందరగోళానికి దారి తీయడమేకాకుండా రాజకీయ రవాణాపరమైన ఆలోచనతో తీసుకున్న నిర్ణయంగా కనిపిస్తోంది. ఎందుకంటే 1970 దశకం నుంచి కూడా దేశం లో జరిగిన విదేశీ వ్యతిరేక ఉద్యమానికి అసోం కేంద్రంగా ఉంది. పౌర సత్వానికి కటాఫ్ తేదీగా 1971 మార్చి 25ను నిర్ణయించడమే బంగ్లాదేశ్ నుంచి వలసల విషయంలో ఈ రాష్ట్రం చారిత్రకంగా ఎంత సున్నితంగా ఉందో అర్థమవుతోంది. ఇక రవాణా పరంగా చూస్తే సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్)తో సమన్వయం లాంటి వాటితో పాటుగా అసోం, త్రిపుర సరిహద్దులు వలసదారులను తిప్పి పంపే ఆపరేషన్లకు ఎక్కువ అనుకూలంగా ఉంటాయి. అంతేకాకుండా అసోం, త్రిపురలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాలు కూడా అక్రమ వలసదారులను వేగంగా గుర్తించి వెనక్కి పంపించడానికి ప్రాధాన్యత ఇస్తున్నది. దీనికి భిన్నంగా తృణమూల్ కాంగ్రెస్ పాలనలోని పశ్చిమ బెంగాల్ వలసల విషయంలో మరింత సంక్లిష్టమైన రాజకీయ వైఖరిని అవలంబిస్తోంది.బంగ్లాదేశ్ ప్రాంతానికి చెందని వారితో పాటుగా రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న బెంగాలీ మాట్లాడే వారిని బెంగాలీ వ్యతిరేకులుగా ముద్ర వేయడాన్ని, బలవంతంగా వారిని వెనక్కి పంపించే విధానాలకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మొదటి నుంచి వ్యతిరేకమనే విషయం తెలిసిందే. ఈ రాజకీయ భిన్నవైఖరి కారణంగానే పశ్చిమ బెంగాల్ కాకుండా అసోం, త్రిపురలను వలసదారులను వెనక్కి పంపించడానికి ఎంచుకోవడానికి కారణమైందని అర్థమవుతోంది. అయితే ఈ వైఖరి రవాణా పరమైన, నైతికపరమైన సమస్యలను లేవనెత్తుతోంది. 2025 మే 25న ఘజియాబాద్ నుంచి అగర్తలకు సైనిక విమానం ద్వారా 160 మంది వలసదారులను తరలించడం లాంటి ఘటనలు ఆందోళన, అస్పష్టతలను కలిగిస్తున్నాయి. నిర్బంధంలో ఉన్న వారెక్కడున్నారనే దానిపై తనకేమీ తెలియడం లేదని వారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేయడం మానవ హక్కులపరమైన సమస్యలకు అద్దం పడుతున్నాయి.వలసదారులను కళ్లకు గంతలు కట్టి, చేతులకు బేడీలు వేసి జనసంచారంలేని ప్రాంతంలో లేదా సుందర్బ న్స్ లాంటి ప్రమాదకరమైన ప్రాంతాల్లో వదిలేస్తున్నట్టు వస్తున్న వార్తలు ఈ ప్రక్రియ ఎంత అమానుషంగా జరుగుతోందో ఎత్తిచూపుతోంది. మయన్మార్‌నుంచి నిర్దాక్షిణ్యంగా తరిమివేయబడ్డ రోహింగ్యాలు కూడా వీరిలో ఉండడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే వారు స్వదేశానికి తిరిగి వెళ్లిన తర్వాత తీవ్రమైన వేధింపులు, చిత్రహింసలకు గురయ్యే ప్రమాదం ఉంది. 40 మంది రోహింగ్యాలను అండమాన్ నికోబార్ దీవులకు విమానంలో తీసుకు వచ్చి మయన్మార్ సమీపంలోని సముద్రం వద్ద వదిలేశారని, ట్రంప్ తరహా క్రూరత్వ విధానంతో పోలుస్తూ తీవ్ర వార్త ఆరోపించింది. విచక్షణారహితంగా అమలు చేసే విధానంలో భారతీయ పౌరులను కూడా విదేశీయులుగా తప్పుగా గుర్తించే ప్రమాదం కూడా ఉంది. అసోంలో 'మియా'గా ముద్రపడిన బెంగాలీ మాట్లాడే ముస్లింలు ఓటరు గుర్తింపు కార్డులు, ఆధార్ కార్డులు లాంటి సరైన పత్రాలు కలిగి ఉన్నప్పటికీ వేధింపులకు గురి అవుతున్నారు.ఈ ప్రక్రియ దేశచట్టాలను బేఖాతరు చేయడం. అట్టడుగు వర్గాల కష్టాలను మరింత ఎక్కువ చేసేదిగా ఉంది. అసోం వలసల విషయంలో బిజెపి వైఖరి దాని హిందూ జాతీయతా విధానానికి అద్దం పడుతున్నది. ముస్లింలు ముఖ్యంగా బంగ్లాదేశ్ ప్రాంతానికి చెందిన వారిని 'చొరబాటుదారులు' గా దేశ భద్రత, హిందూ ఉనికికి ముప్పుగా అది అభివర్ణిస్తోంది. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) కింద హిందువుల పట్ల ఉదారత చూపడం, మరోవైపు ముస్లిం వలసదారులను మనుషుల కన్నా తక్కువగా చూడడం, వారిని 'చెదపురుగులు'గా అభివర్ణిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2018లో చేసిన వ్యాఖ్యలు దీనికి నిదర్శనం. 2014కు ముందు రాష్ట్రంలో ప్రవేశించిన హిందూ బంగ్లాదేశీయులపై ఎలాంటి చర్యా ఉండబోదంటూ అసోం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ చేసిన ప్రకటన సైతం ఈ మతపరమైన వివక్షను నెత్తికెత్తుతోంది. ఇది మతంతో సంబంధం లేకుండా అన్ని వలసలను వతిరేకించే అసోం జాతీయ వాదుల వైఖరికి భిన్నవైనవి.ఈ మతతత్వ ముద్ర ఎన్నికల ప్రయోజనాలకు పనికి వస్తుంది. 2016లో అసోం అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ముస్లిం 'చొరబాట్ల' భయాన్ని జనంలో కలిగించడం ద్వారా పరిపాలన సవాళ్ల నుంచి వారి దృష్టిని మళ్లించాలని బిజెపి అనుకుంటోంది. అయితే దీని వల్ల స్థానిక అసోమీ ఓటర్లు దూరమయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఈ విధానం భారత్ బంగ్లాదేశ్ సంబంధాలను మరింత దెబ్బ తీసే ప్రమాదం ఉంది. బంగ్లాదేశ్ సరిహద్దులకు ఆనుకొని వున్న ప్రాంతాలు ముఖ్యంగా ధుబ్రి, నాగావ్, మోరీగావ్, బార్‌పేట, సల్మారా మంతకార్, గోల్‌ఫారా జిల్లాలోని స్థానికంగా నివాసమున్న భారతీయ పౌరులకు ఆయుధాల లైసెన్స్ మంజూరు చేయాలని గత మే 28న అసోం మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం తీవ్రమైన చర్చను రగిలించింది. ఈ విధానం బెంగాలీ మాట్లాడే ముస్లింలు, చాలా వరకు బంగ్లాదేశ్ ప్రాంతానికి చెందినవారే మెజారిటీగా వున్న ప్రాంతాలు స్థానిక అసోమీ ప్రజలు మైనారిటీగా ఉన్న ప్రాంతాలను టార్గెట్ చేస్తోంది.ముఖ్యంగా బంగ్లాదేశ్‌లో అశాంతి వలసదారులను వెనక్కి పంపించేందుకు అసోం చేపట్టిన ప్రయత్నాల కారణంగా ఈ వర్గాలు అభద్రతా భావాన్ని ఎదుర్కొంటున్నాయని బిశ్వ శర్మ భావిస్తున్నారు. 1959 నాటి ఆయుధాల చట్టం, 2016 ఆయుధాల నిబంధనలు ఈ విధానానికి మూలం. ఈ విధానం పౌరులను సాయుధులుగా మార్చడానికి సంబంధించినది కాదని 1979 1985 మధ్య జరిగిన ఒకప్పటి అసోం ఆందోళన నాటి డిమాండ్‌ను నెరవేర్చడమని శర్మ వాదిస్తున్నారు. అయితే పౌరులకు ఆయుధాలను అందించడంపై దృష్టి పెట్టే ఈ విధానం శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సామర్థ్యంపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. పౌరులకు రక్షణ కల్పించడంలో బిఎస్ఎఫ్ అసోం పోలీసుల వైఫల్యానికి ఇది సంకేతమని అసోం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, తృణమూల్ కాంగ్రెస్ ఎంపి సుష్మితా దేవ్ లాంటి విమర్శకులు అంటున్నారు.ఈ నిర్ణయం 'గన్ కల్చర్'ను ప్రోత్సహిస్తుందని, స్థానికుల ఘర్షణలను నివారించడం బదులు వాటికి మరింత ఆజ్యం పోసే ప్రమాదం ఉందని వారంటున్నారు. 'అరాచకం దిశగా ప్రమాదకరమైన అడుగు' గా ప్రతిపక్ష నాయకుడు గౌరవ్ గొగోయ్ అభివర్ణించారు. అంతేగాక బూటకపు ఎన్‌కౌంటర్లు లాంటివి చోటుచేసుకునే ప్రమాదం ఉందని కూడా ఆయన హెచ్చరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ విధానాన్ని తీసుకు రావడం వెనుక ఎన్నికల ప్రయోజనాలు ఉన్నాయని స్పష్టం అవుతుంది. ప్రభుత్వ సవాళ్ల నుంచి ఓటర్ల దృష్టిని మళ్లించడంతోపాటు తన హిందూత్వ ఓటర్ల బేస్‌ను బలోపేతం చేసుకోవడం కోసం బిజెపి వలస వ్యతిరేక సెంటిమెంట్‌ను రగిలిస్తోందని అర్థమవుతుంది.

# అసోం పౌరులకు తుపాకులిస్తారా?

%సరిహద్దుల్లో అక్రమ చొరబాటుదారుల బారినుంచి తమను తాము రక్షించుకోవడానికి స్థానిక పౌరులకు ఆయుధాలు అందించడానికి అసోం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరం, వివాదాస్పదంగా తయారైంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని అసోం రాష్ట్ర ప్రభుత్వం మారుమూల, దుర్బల ప్రాంతాల్లోని స్థానిక పౌరులు స్వయం సమాజాలకు ఆయుధాల వినియోగానికి లైసెన్సులు జారీ చేయడానికి నిర్ణయించింది. బంగ్లాదేశ్‌ను ఆనుకుని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో నివసించే స్వదేశీ సమాజాలు దుర్బలంగా ఉన్నాయని అందువల్ల వారికి ఆయుధాల వినియోగానికి లైసెన్సులు మంజూరు చేస్తే వారికి వ్యక్తిగత భద్రత సమకూరడమే కాక, వారిలో మనోధైర్యం పెరుగుతుందని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చెబుతున్నారు. అసోంలోని అంతర్రాష్ట్ర సరిహద్దు సమీపాన గల ప్రజలకు మాత్రం ఈ విధంగా ఆయుధాల లైసెన్సులు జారీ చేయడం జరగదని స్పష్టం చేస్తున్నారు. నిర్దిష్టమైన పౌరసమాజాలకు సాయుధ లైసెన్సులు అందిస్తే విపరీతంగా దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందన్న వాస్తవాన్ని అసోం ప్రభుత్వం తెలుసుకోవడం లేదు.

చట్టపరమైన అధికారానికి, ఆయుధాల వినియోగంపై గుత్తాధిపత్యానికి మధ్య ఉన్న రేఖ చెరిగిపోతుంది. స్థానికులు ఎవరో, స్థానికేతరులెవరో ఎంపిక చేయడం చాలా కష్టం. స్థానికేతరులను మినహాయించి, స్థానికులకే ఆయుధాల లైసెన్సులు అందిస్తే ఒకరిపై ఒకరికి నిఘా, పౌరసమాజాల మధ్య శత్రుత్వం పెరిగిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా ప్రవేశించే వలసదారుల ఏరివేత ప్రభుత్వ చర్యలను మరింత సంక్లిష్టం చేస్తుంది. ప్రైవేట్ వ్యక్తులు గందరగోళంలో పడతారు. ఉల్ఫా వంటి తిరుగుబాటు గ్రూపుల ఆందోళనలు, హింసాత్మక సంఘటనలతో నిత్యం సతమతమయ్యే అసోం రాష్ట్రంలో పౌరుల చేతుల్లోకి ఆయుధాలను విశేషంగా అందిస్తే మరింత హింస పెరుగుతుందే తప్ప తగ్గదు. ఆత్మరక్షణకోసం అని చెప్పుకుంటున్నా వ్యక్తిగత భద్రత పేరుతో ఆయుధాల వినియోగం విపరీతంగా పెరిగిపోతుంది. అక్రమ ఆయుధ



ప్రైవేట్ మార్కెట్‌కు ద్వారాలు తెరుస్తాయి.ఇది ఒక విధంగా పౌరులను రక్షించవలసిన ప్రధాన బాధ్యత నుంచి రాష్ట్ర ప్రభుత్వం తప్పుకున్నట్టు అవుతుంది. దుర్బల ప్రాంతాల్లో ప్రభుత్వం తన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి, భద్రతా ఉనికిని పెంచుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యామ్నాయం. ఆధునిక రాష్ట్రాల్లో హింసాత్మక సాధనాలపై, ఆయుధాలపై గుత్తాధిపత్యం ప్రభుత్వానికి, అది అమలు చేసే సంస్థల వద్దనే ఉంటుందని అందరికీ తెలుసు. భారతదేశంలో ఆయుధాల లైసెన్సులు నిబంధనల ప్రకారం అత్యంత అవసరం కలిగిన వారికి మాత్రమే జారీ అవుతాయి. ఆయుధ చట్టం 1959, ఆయుధ నిబంధనలు 2016 ప్రకారం వ్యక్తుల స్వీయ రక్షణకు ఆయుధాలను(%ఔమ్ఖజూశీఅం ఽవటవఅంవ%) అందించడానికి కఠినతరమైన లైసెన్సింగ్ ప్రక్రియ అమలులో ఉంది. ఈ మేరకు వ్యక్తులను గుర్తించడం ఎంతో రిస్కుతో కూడుకున్నది. చట్టం ప్రకారం తుపాకీలకు లైసెన్సులు ఇవ్వడం, పర్యవేక్షించడం, తిరిగి వాటిని పొందడం ప్రభుత్వానికి కష్టతరం చేస్తాయి. చివరకు తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి ఆయుధాలు వెళ్లే ప్రమాదం ఎదురవుతుంది.అసోంలో స్థానిక ప్రజలు అనేక మంది కనీస వసతులు కరువై బతుకుతున్నారు. వీరికి ఆయుధాలను కొనుగోలు చేసే స్తోమత లేదు. సంపన్నులు మాత్రమే వీటిని కొనుగోలు చేయగలరు. అలాగే ఆయుధాల వినియోగంలో శిక్షణ పొందడం, అందులో నైపుణ్యం సాధిస్తేనే స్వీయ రక్షణకు ఆయుధాలను వినియోగించ గలుగుతారు. అసోం రాష్ట్ర ప్రభుత్వం పౌరులకు తుపాకీలు అందిస్తే ఏవైనా ఉద్రిక్తతలు పెరిగినప్పుడు ప్రభుత్వంతో పనిలేకుండా తూటాలతోనే జనం జవాబివ్వడం జరుగుతుంది. గతంలో కూడా 1985 నుంచీ అసోంలో ఆయా ప్రాంతాల వారు తుపాకీ లైసెన్సుల కోసం డిమాండ్ చేస్తున్నా గత ప్రభుత్వాలు సాహసించలేదు. ఇది రాజ్యాంగ విరుద్ధమే కాక హింస పెరుగుతుందనే భయంతో ఈ విషయాన్ని పట్టించుకోలేదు. అందువల్లనే చాలా మంది స్థానిక తెగల వారు స్థానికేతరుల ఒత్తిడి వల్ల ఒత్తిళ్లకు లొంగి భూములు అమ్ముకోవలసి వచ్చిందని అసోం ముఖ్యమంత్రి హిమంత శర్మ ఆరోపించడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి.దేశంలో పౌరులకు ఆయుధాల లైసెన్సులు జారీ చేయడం అన్నది మొట్టమొదటిసారి కాదు. జమ్మూకశ్మీర్‌లో విలేజి డిఫెన్స్‌గార్డు (గ్రామ రక్షకులు)గా పౌరులకు ప్రభుత్వం శిక్షణ ఇచ్చింది. అయితే తుపాకీ లైసెన్సులు మంజూరు లోను, వినియోగం లోనూ అవకతవకలు ఎన్నో జరగడంతో ఈ పథకం పక్కదారి పట్టింది. పంజాబ్ ప్రభుత్వం కూడా స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా ఒకనాడు పౌరులకు శిక్షణ ఇచ్చింది. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సల్స్ హింసను నివారించడానికి 2006లో గిరిజనులను సల్వాజుడుం పేరుతో నిఘా గ్రూపుగా ఏర్పాటు చేసింది.అయితే భారీ ఎత్తున అక్రమ ఆయుధాలను పట్టివేయడం, మానవ హక్కుల ఉల్లంఘన తదితర సంఘనలు చోటు చేసుకోవడంతో సుప్రీం కోర్టు జోక్యం చేసుకుంది. ఇటువంటి అమానవీయ వాతావరణం కల్పించడం యువత పెడదారి పట్టే ప్రమాదం ఉంటుందని హెచ్చరించింది. పుస్తకాలకు బదులు యువతకు తుపాకీలు అందించడం, గార్డులుగా వారిని అడవుల్లో నిలబెట్టి దోపిడీకి అవకాశం ఇచ్చినట్టు అవుతుందని సుప్రీం కోర్టు హెచ్చరించింది. చివరకు దేశ విధ్వంసానికి బాట పరిచినట్టు అవుతుందని వ్యాఖ్యానించింది. సుప్రీం కోర్టు ఇచ్చిన ఈ తీర్పు అసోం ప్రభుత్వానికి కూడా వర్తిస్తుంది.